క్లుప్తంగా

నేడు నూకతోటి రాజేష్ ప్రచారం

పిచ్చాటూరు: వైఎస్సార్ సీపీ సత్యవేడు నియోజకవర్గ అభ్యర్థి నూకతోటి రాజేష్ బుధవారం పిచ్చాటూరు మండలంలో ప్రచారం నిర్వహిస్తారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కేవీ చలపతి రాజు తెలిపారు. ఉదయం 8.30 గంటలకు రాజేష్ మండలంలోని శివరిగికి చేరుకుని ప్రచారం ప్రారంభిస్తారన్నారు. అక్కడ నుంచి సిద్ధిరాజుకండ్రిగ, గోవర్ధనగిరి, కారూరు, అడవికొడియంబేడు, అప్పలరాజుకండ్రిగ, అడవి శంకరాపురం, పులికుండ్రం, బంగాళ, ఎస్ఎస్ బీ పేట, హనుమంతాపురం పంచాయతీల్లో ప్రచారం నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఓటు హక్కు వినియోగించుకోండి



మాట్లాడుతున్న ఎస్‌ఐ రాఘవేంద్ర

శ్రీకాళహస్తి(తొట్టంబేడు): ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌ఐ రాఘవేంద్ర అన్నారు. తొట్టంబేడు మండలంలోని బోనుపల్లి, తొట్టంబేడు, తంగేళ్లపాళెం, శివనాథపాళెం, కారాకొల్లు గ్రామాల్లో ప్రత్యేక బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల నియమావళికి విఘాతం కలిగించవద్దన్నారు.

నాడు-నేడు పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న రామచంద్రారెడ్డి

ఏర్పేడు: మనబడి నాడు-నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సమగ్ర శిక్ష జిల్లా అధికారి, ప్లానింగ్ కో-ఆర్డినేటర్ రామచంద్రారెడ్డి ఆదేశించారు. మంగళవారం మండలంలోని వికృతమాల ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వివిధ పాఠశాలల్లో నాడు-నేడులో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు వివరించారు. పనులన్నింటినీ ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని హెచ్ఎంలకు సూచించారు. కార్యక్రమంలో సీఆర్పీ మురళి తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

శ్రీకాళహస్తి: పట్టణంలోని పీవీరోడ్డులో వెలసిన అంకాళమ్మ ఆలయం వద్ద మంగళవారం అమావాస్యను పురస్కరించుకుని నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండేళ్లుగా ప్రతి అమావాస్యకు భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గోవర్ధన్‌రావు, యశ్వంత్‌రావు, ఉమేష్‌రావు, క్రాంతికుమార్, డాక్టర్ కృపానిధి, ఉపేంద్రరెడ్డి, రాఘవేంద్ర, సావిత్రిబాయి, మాధవ, సాయి, సుశీల, బాబు, వినీత్ రెడ్డి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత క్యాన్సర్ వైద్యపరీక్షలు



వైద్యపరీక్షలు చేయించుకుంటున్న మహిళలు

శ్రీకాళహస్తి: రాష్ట్రీయ సేవాసమితి వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి పద్మశ్రీ డాక్టర్ గుత్తా మునిరత్నం మూడవ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని పానగల్‌లో గల రాస్ మహిళా వాణి కార్యాలయంలో మంగళవారం ఉచిత క్యాన్సర్ మెగా వైద్య శిబిరం నిర్వహించారు. అంతకుముందు మునిరత్నం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంచాలకులు నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో క్యాన్సర్ మహమ్మారి అధికంగా ఉన్న నేపథ్యంలో ఆదిలోనే గుర్తించేందుకు ఈ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు, రక్తపోటు, మధుమేహం, హెపటైటిస్-బి, నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు వెంకయ్యబాబు, రెడ్డికుమారి, మెహతాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో కేంద్ర బలగాలు కవాతు



కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

పిచ్చాటూరు: మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో మంగళవారం సాయంత్రం కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి. స్థానిక ఎస్‌ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కవాతు పిచ్చాటూరు, కారూరు, అడవికొడియంబేడులో సాగింది. ఈ సందర్భంగా ఎస్‌ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గానికి 300 మంది పారా మిలిటరీ పోలీసులను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. మరో వారంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా మండలంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో కవాతు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కవాతులో హెడ్ కానిస్టేబుల్ హరిహరన్, కానిస్టేబుల్ ఎంజీ రామచంద్రన్ పాల్గొన్నారు.

ముక్కంటి క్షేత్రానికి కొత్త వైభవం తెస్తా

- నేను మళ్లీ ఎమ్మెల్యేగా గెలిస్తే స్కిట్ కళాశాల తెరిపిస్తా
- స్వర్ణముఖి నదిలో మురుగునీరు కలవకుండా పైపులైన్ ఏర్పాటు చేయిస్తా
- శ్రీకాళహస్తి అభివృద్ధిపై ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి మనోగతం



శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గ ఓటర్లు నిండు మనసుతో ఆశీర్వదించి 2019 ఎన్నికల్లో రికార్డు స్థాయి మెజారిటీతో గెలిపించారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో తోడున్నాను. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా పేదలకు అందేలా చర్యలు తీసుకున్నా. నియోజవకర్గంలో 30ఏళ్లుగా జరగని అభివృద్ధిని ఈ మూడున్నరేళ్లలో చేసి చూపించా. సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గ ప్రజలకు మరింత దగ్గరయ్యాను అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి తెలిపారు.

మళ్లీ పెద్ద మనస్సుతో ఆశీర్వదించి గెలిపిస్తే..

- నియోజకవ్గంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా శ్రీకాళహస్తిలో ఉన్న ఎమ్మెల్యే కార్యాలయానికి ఫోన్ చేసిన 24 గంటల్లోపు పరిష్కరించి వారి చేత ఒక్క మొక్క నాటించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నా.
- ఇక సంక్షేమ కార్యక్రమాల విషయానికొస్తే.. నియోజకవర్గంలో ఉన్న పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే వచ్చేలా చర్యలు.
- చిరువ్యాపారులకు భరోసా పేరుతో కులవృత్తుల వారికి పనిముట్లు, తోపుడుబండ్లు, స్థ్లాల కేటాయింపు.
- నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ, ఉపాధి కల్పన, ప్రభుత్వం నుంచి సబ్సిడీ రుణాలు బ్యాంకు ద్వారా ఇప్పించి ఆర్థిక పురోగతికి దోహదం.

చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలు ఇవే..

- రూ.100 కోట్లతో శ్రీకాళహస్తీశ్వరాలయ మాస్టర్ ప్లాన్ పనులు పూర్తి.
- స్వర్ణముఖీ నది ప్రక్షాళన, మురుగునీరు పవిత్ర నదిలో కలవకుండా పైపులైన్ ఏర్పాటు చేసి సీవ్స్ ప్లాంట్‌కు అనుసంధానం. స్వర్ణముఖి నది కరకట్టను విద్యుత్ దీపాలతో సుందరీకరణ చేయిస్తా.
- స్వర్ణముఖి నదిపై డ్యామ్ నిర్మించి నిత్యం నీరు నిల్వ ఉంచి, ఆ నీటిని తాగు, సాగునీటి అవసరాలకు వినియోగించేలా చేస్తా.
- సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ సామర్థ్యం పెంచి సంవత్సరం పొడవునా నీరు నిల్వ ఉండేలా చేసి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు తాగునీటి పంపింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయిస్తా.
- శ్రీకాళహస్తి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కార చూపుతూ ఐదు వంతెనలను కలుపుతూ శివమ్ టు శివమ్ రోడ్డు అభివృద్ధికి చర్యలు చేపడతా.
- రేణిగుంట విమానాశ్రయం నుంచి శ్రీకాళహస్తి ఆలయానికి రామాపురం మీదుగా ఉన్న రోడ్డును అభివృద్ధిని చేస్తాం
- స్కిట్ కళాశాలను జేఎన్‌టీయూతో అనుబంధం చేసి కళాశాలను తెరిపించి స్థానిక విద్యార్థులకు ఇంజినీరింగ్ విద్యను అందించి పూర్వ వైభవం తీసుకొస్తాం.
- శ్రీకాళహస్తిలో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం ఏర్పాటు.
- ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని జిల్లా ఆస్పత్రిగా అభివృద్ధి చేసి ట్రామాకేర్ సెంటర్, డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేస్తాం. బాలాజి మెడికల్ కాలేజితో అనుసంధానం అత్యుత్తమ వైద్యసేవలు అందిస్తాం.
- శ్రీకాళహస్తిలో క్రీడాభివృద్ధి కోసం పట్టణంలోని డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మినీ క్రికెట్ స్టేడియం, జిమ్, ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయిస్తా.

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటాం



ప్రచారం చేస్తున్న పవిత్రారెడ్డి



శ్రీకాళహస్తి: నియోజకవర్గంలో బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఎమ్మెల్యే అయిన తరువాత నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నారని అయన కుమార్తె పవిత్రారెడ్డి అన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మంగళవారం పట్టణంలోని 18వ వార్డు పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అందిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం ప్రజాసంక్షేమం కోసమే పాటు పడుతున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో పేద ప్రజల కోసం సీఎం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఇకపై వాడవాడలా వైఎస్సార్‌సీపీ కార్యాలయాలు ప్రారంభించి సమస్యలను వారి వార్డులోనే పరిష్కరించే విధంగా ఈ కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి గురుమూర్తికి ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

నాన్ లోకల్ వద్దు

"లోకల్ ముద్దు.. నాన్ లోకల్ వద్దు'' అని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రా రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆమె 18వ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు ఆమెకు బ్రహ్మరథం పట్టారు. గజమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె లోకల్ అయిన తన తండ్రిని ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జనార్దన్ పవార్, రమణస్వామి, పఠాన్ ఫరీద్, శంకర్, రియాజ్, కృష్ణ, టింబ, పెరుమాళ్, షబ్బీర్, అశీమ్, బాబా, జాఫర్, ఫయజ్, బావాజీ, ఉస్మాన్, కలేషా, మొబ్బుల్, ధనమ్మ, మురళీయాదవ్, చంద్ర, శివయాదవ్, ప్రమీల, పద్మ, చక్రాల ఉష, దీపిక, జయశ్రీ, ప్రమీల, మస్తాని, బుగ్గ హరి, శంకర్, చంద్ర, మాతయ్య, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రచార కమిటీ చైర్మన్‌గా వెంకటయ్య



నియామకపత్రం అందుకుంటున్న వెంకటయ్య

రేణిగుంట: వైఎస్సార్‌సీపీ రేణిగుంట మండల ప్రచార కమిటీ చైర్మన్‌గా మండలంలోని తారక రామానగర్‌కు చెందిన పి.వెంకటయ్యను నియమితులయ్యారు. ఆయన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి నుంచి నియామకపత్రం అందుకున్నారు. తనపై విశ్వాసంతో మండలస్థాయి పదవిని కేటాయించడం సంతోషకరమని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పని చేసేవారికి సముచిత స్థానం వైఎస్సార్ సీపీలోనే దక్కుతుందని చెప్పారు.

పేదల పక్షపాతి సీఎం జగన్

ఏర్పేడు: ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో జనరంజక పాలన కొనసాగుతుందని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి సతీమణి నవ్యకిరణ్ అన్నారు. మంగళవారం మండలంలోని మోదుగులపాలెం, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఎన్నికల ప్రచారం జరిగింది. ఆమె మాట్లాడుతూ సీఎం జగనన్న పేదల పక్షపాతి అన్నారు. మహిళల అభివృద్ధి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. మళ్లీ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మంచు సురేఖ, రాజేంద్రన్, రమేష్, గాండ్ల శివకుమార్, నరేష్, చంగయ్య, కృష్ణయ్య, బాబు, సునీల్, సుమన్, చంద్రయ్య, అయ్యప్ప, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ముత్తుకు మాతృవియోగం



ఆర్కాడు వరలక్ష్మి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలకసంఘం మాజీ కౌన్సిలర్ ఆర్కాడు ముత్తుకు మాతృవియోగం కలిగింది. మంగళవారం ఆమె మరణించింది. బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆమెకు నివాళులు అర్పించి ముత్తును పరామర్శించారు.

బియ్యపు మధుసూదన్‌రెడ్డిని ఆదరించండి



మాట్లాడుతున్న అంజూరు తారక శ్రీనివాసులు

శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డిని మరోసారి ఆదరించాలని శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని మహేష్ కల్యాణ మండపంలో మంగళవారం నాయీబ్రాహ్మణుల అధ్యక్షుడు శ్రీహరి పాలకమండలి సభ్యులు ఆవుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో నాయీ బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ గత పదేళ్లుగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి నాయీ బ్రాహ్మణ కుటుంబాలకు ఎంతో సేవా చేశారన్నారు. అదేవిధంగా ఆయన జన్మదినం సందర్భంగా నాయీ బ్రాహ్మణులకు కావాల్సిన వృత్తిపరమైన వస్తువులను కూడా అందజేశారని, గతంలో ఎన్నడూ లేని విధంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో బోర్డు మెంబరుగా అవకాశం ఇచ్చారని తెలిపారు. మరోసారి ఎమ్మెల్యే ఆయనను గెలిపించాలనికోరారు. కార్యక్రమంలో నాయకులు పగడాల రాజు, కొత్తపాటి శ్రీనివాసులు, వెంకటేశ్వరరాజు, ఉత్తరాజి శరవణ, పరమశివం సురేంద్ర, మునిరామయ్య, భాస్కర్, వెంకటేశ్వర్లు, సుధాకర్, కిషోర్, రాఘవేంద్ర, దినేష్, సురేష్, శివయ, శోభన్‌బాబు, భాస్కర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాలుడి మృతికి నివాళి



ప్రసాద్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నూకతోటి రాజేష్

నాగలాపురం: సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ మంగళవారం బైటకొడియంబేడులో మరణించిన బాలుడికి నివాళులర్పించారు. మండలంలోని బైటకొడియంబేడులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడో తరగతి విద్యార్థి ప్రసాద్ (12) మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యరి నూకతోటి రాజేష్ బైటకొడియంబేడు గ్రామానికి చేరుకుని ప్రసాద్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అతడి కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

వలంటీర్ల రాజీనామా



రాజీనామా పత్రం అందజేస్తున్న వలంటీర్లు



పిచ్చాటూరులో ఎంపీడీఓ శ్రీనివాసులుకు రాజీనామా పత్రాలను సమర్పిస్తున్న వలంటీర్లు

పిచ్చాటూరు: మండలంలో ఐదుగురు వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. ఎస్ఎస్‌బీ పేటకు చెందిన మణయ్య, హనుమంతాపురానికి చెందిన బాలాజీ, రామాపురానికి చెందిన నాగరాజు, జబసెలివ్వ, రజానగరానికి చెందిన అంకయ్య తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. వీరందరూ స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి చేరుకుని తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ శ్రీనివాసులుకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయడానికే తాము రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

నాగలాపురంలో..

నాగలాపురం: మండలంలోని సురుటుపల్లె పంచాయతీకి చెందిన ముగ్గురు వలంటీర్లు స్వచ్ఛందంగా తమ ఉద్యోగానికి రాజీనామా చేశారు. మంగళవారం తమ రాజీనామా పత్రాన్ని నాగలాపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పీఎంకే బాబుకు అందజేశారు. టీడీపీ, జనసేన వేధింపులతో తమ పదవికి రాజీనామా చేశామని వలంటీర్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి శాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు.

గెలిపించండి.. ప్రజాసేవ చేస్తా



దాసుకుప్పంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్



వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రాఘవయ్య

సత్యవేడు: తనని ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు సేవకుడిలా సేవ చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ అన్నారు. మంగళవారం ఆయన దాసుకుప్పం, చెన్నేరి, మదనంజేరి, తొడుకుల్లి, ఆంబాకం సీతారాంపేట, పేరడం, శిరుణంబూదూరు, బాలకృష్ణాపురం, కాదిరివేడు, మదనంబేడు, పుదుకుప్పం గ్రామాల్లో ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేసి ఓటు వేయమని అభ్యర్థించారు. ఈ సందర్భంగా దాసుకుప్పంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలూ కృషి చేస్తున్నారన్నారు. విశ్వసనీయతకు మారు పేరు జగనన్న అని, ఆయన చెప్పారంటే కచ్చితంగా చేస్తారనే నమ్మకం ప్రజల్లో బలంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి, ఎమ్మెల్యేగా తనని, ఎంపీగా డాక్టర్ గురుమూర్తి గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి పట్టంకడితే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ సీఎం అవుతారని, సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందన్నారు.

బాబువి బూటకపు హామీలు...

చంద్రబాబు మరోసారి బూటకపు హామీలతో అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నారని, ఆయన మాటలను నమ్మవద్దని ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ కోరారు. హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత మేనిఫెస్టోనే మాయం చేసిన ఘనుడు చంద్రబాబు అన్నారు. జగన్న ప్రభుత్వంలో పథకాలన్నీ నేరుగా ఇంటికే వస్తాయన్నారు. టీడీపీ ప్రభుత్వంలో పథకాలు కాదుగదా చిన్న సర్టిఫికెట్ కావాలన్నా జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు.

వైఎస్సార్‌సీపీకి ఎమ్మార్పీఎస్ మద్దతు

ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్ దాసుకుప్పం ప్రచారం చేస్తున్న సమయంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాఘవయ్య తన అనుచరులతో కలసి వైఎస్సార్ సీపీకి మద్దతు ప్రకటించారు. సత్యవేడు నియోజవర్గంలో నూకతోటి రాజేష్‌ను, తిరుపతి లోక్ సభకు గురుమూర్తిని గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. తమ గెలుపునకు మద్దతు పలికినందుకు నూకతోటి రాజేష్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి పరిశీలకుడు బీరేంద్రవర్మ, పార్టీ మండల కన్వీనర్ కే. సుశీల్‌కుమార్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కేవీ నిరంజన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కే. చంద్రశేఖర్, సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, సురుటుపల్లి ఆలయ మాజీ చైర్మన్ ఏవీఎం మునిశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సురాజ్, మండల సచివాలయ కన్వీనర్ బి.సోమశేఖర్, మహిళా విభాగం జిల్లా సభ్యురాలు మస్తానీ, దాసుకుప్పం సర్పంచ్ రవిరెడ్డి, పి.రమేష్, వెంకటేశన్, శేఖర్, రూబెన్, బాలాజీ, ఎంపీటీసీ సభ్యుడు కే. బాలయ్యరెడ్డి, వీడీ శరవణన్, ఎం.సుధాకర్, రమణ, ఎంపీటీసీ మాజీ సభ్యుడు సెల్వం, పార్టీ నాయకులు రంజిత్‌కుమార్, యుగంధర్, రాబర్ట్, కనకరాజ్, ఆనంద్, రాము, నిత్య, శ్రీనివాసులు రెడ్డి, యూత్‌వింగ్ నియోజకవర్గ అధ్యక్షుడు ఈ. గోవిందస్వామి, యువజన విభాగం మండల అధ్యక్షుడు వంశీకృష్ణ, శ్రీధర్ రెడ్డి, బి. సురేంద్ర, సోము, దీన తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించండి




ప్రచారం నిర్వహిస్తున్న బియ్యపు శ్రీవాణిరెడ్డి


శ్రీకాళహస్తి: రాష్ట్రంలో పేదల భవిష్యత్ బాగుండాలంటే వైఎస్సార్‌సీపీని ఆదరించాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణిరెడ్డి అన్నారు. పట్టణంలోని 29వ వార్డులో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ధిని వివరించారు. ఆమె మాట్లాడుతూ సంక్షేమ ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని కొనియాడారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి నిత్యం ప్రజల్లో మమేకం అవుతూ వారి సమస్యలను పరిష్కరించారన్నారు. నాలుగేళ్ల కాలంలో టీడీపీ నాయకులకు ప్రజలు కనబడలేదన్నారు. కరోనా కష్టకాలంలో ఎమ్మెల్యే తన ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవ చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు తలప దామోదర్‌రెడ్డి, మేకల జయరామయ్య, బుజ్జిరెడ్డి, ఆర్కాడు ముత్తు, జయదేవన్‌గిరి, రెడ్డిపల్లి మురళి, మధురెడ్డి, హేమంత్, సునీల్‌రెడ్డి, వెంకీయాదవ్, కార్తీక్‌రెడ్డి, సాయిరెడ్డి, గురవయ్య, కందాటి ఈశ్వర్‌రెడ్డి, గోపి, వేలు, ఆంటోని, మునీర్ తదితరులు పాల్గొన్నారు.


భాష్యకార్ల ఉత్సవాలు ప్రారంభం

నారాయణవనం: పద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరసామి ఆలయంలో పది రోజులపాటు భాష్యకార్ల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం భాష్యకార్లు తిరుచ్చిపై మాడవీధుల్లో విహరించారు. ఉత్సవాల్లో మంగళవారం ఉదయం సుప్రభాత సేవతో నిత్యపూజా కైంకర్యాలు జరిపారు. సాయంత్రం తిరుచ్చిపై భాష్యకార్లు మాడవీధుల్లో విహరించారు. ఆలయనికి చేరుకున్న ఉత్సవర్లకు ఆస్థానం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీధర్‌భట్టాచార్య మాట్లాడుతూ విశిష్టాద్వైత్వాన్ని వ్యాప్తిలోకి తెచ్చిన వారిలో భాష్యకార్లు ప్రముఖులని అన్నారు.

జగనన్నకు మద్దతుగా నిలవండి







వరదయ్యపాళెంలో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలుపుతున్న ముస్లిం మైనారిటీలు, పిచ్చాటూరు: నీరువాయి దళితవాడలో, ప్రచారం చేస్తున్న మిద్దెల హరి

వరదయ్యపాళెం: మండలంలోని సీఎల్ఎన్‌పల్లె, చిన్న పాండూరు, గూడలవారిపాళెం, నెల్లటూరు, అంబూరు, బత్తలవల్లం పంచాయతీల్లో మండల కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ చిన్నా పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు దామోదర్‌రెడ్డి, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్‌బాబు, సింగిల్ విండో చైర్మన్ హరిబాబురెడ్డి, నాయకులు బందిల సురేష్, వినోద్ యాదవ్, సర్పంచులు చంద్రారెడ్డి, దుడ్డు వేణు, సాయిరెడ్డి, అలీ, సచివాలయ కన్వీనర్లు మాధవయ్య, నాయకులు పాల్గొన్నారు.

ముస్లిం, మైనారిటీల మద్దతు వైఎస్సార్‌సీపీకే

జగనన్నను మళ్లీ సీఎం చేసుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని వరదయ్యపాళెం మండలంలోని ముస్లిం, మైనారిటీలు తెలిపారు. మంగళవారం వరదయ్యపాళెం, ముస్లింపాళెం గ్రామాల్లో వక్ఫ్ బోర్డు డైరెక్టర్, కార్యదర్శులు అబ్దుల్, లతీఫ్, కో-ఆప్షన్ సభ్యుడు సిద్దిక్ ఆధ్వర్యంలో మైనారిటీ నేతలు ప్రచారం చేశారు.

ఫ్యాను గుర్తుకు ఓటేయండి

పిచ్చాటూరు: ఫ్యాను గుర్తుకు ఓటేసి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ప్రచారం చేశారు. ప్రచారంలో జేసీఎస్ మండల కన్వీనర్ తొప్పయ, సర్పంచ్ అన్నాదురై, ఎంపీటీసీ సభ్యులు బేబి, నాయకులు పాల్గొన్నారు.

జగనన్న కోసం సిద్ధం

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని పార్లపల్లిలో మండల కన్వీనర్ ఆరణి విద్యానాథరెడ్డి, వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి, బుచ్చినాయుడుకండ్రిగలో ఎంపీపీ సుబ్బలక్ష్మి, నాయకులు కోటేశ్వరరావు, మునిరాజా, కొత్తపాళెంలో నాయకులు హరిప్రసాద్, సంజీవయ్య, మునస్వామి ప్రచారం చేశారు.

వైఎస్సార్‌సీపీ ముమ్మర ప్రచారం

శ్రీకాళహస్తి: వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు పగడాల రాజు, అంజూరు తారక శ్రీనివాసులు, సామాను శ్రీధర్‌రెడ్డి ఆదేశాలతో నాయకులు 11వ వార్డు పరిధిలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో లత, మాలతి, హరికృష్ణ, షకీల, కుమారి, మంజుల, మునిరాజమ్మ, పద్మ, ఆమని, శివ, మునికృష్ణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆదరించండి

శ్రీకాళహస్తి: పట్టణంలోని 5, 6, 7వ వార్డుల్లో ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ మిద్దెల హరి ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డి, తిరుపతి ఎంపీగా గురుమూర్తికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

సంక్షేమ పాలనను కొనసాగిద్దాం

నాగలాపురం: పట్టణంలో స్థానిక నాయకులు సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్, తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తిని గెలిపించాలని ప్రచారం చేశారు. నియోజకవర్గ అబ్జర్వర్ ద్వారకనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎగువసాంబయ్యపాళెంలో..

శ్రీకాళహస్తి(తొట్టంబేడు): మండలంలోని ఎగువసాంబయ్యపాళెం సర్పంచ్ జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్‌రెడ్డి, తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దెల గురుమూర్తిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

విస్తృతంగా ఇంటింటా ప్రచారం

ఏర్పేడు: మండలంలో ఎండీపుత్తూరు, ఏర్పేడు, మేర్లపాక, నచ్చనేరి, చిందేపల్లి, కందాడు అంజిమేడుల్లో సర్పంచ్‌లు తాతేకాల్వ మోహన్‌రెడ్డి, మోహనప్రియ, శివయ్య, గంగాధరం, మునిరామయ్య, పెంచలయ్య, బండారుపల్లిలో వైస్ ఎంపీపీ తిరుపతి జనార్ధన్‌రెడ్డి, మన్నసముద్రంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, మాధవమాలలో సయ్యద్ కరీముల్లా ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం చేశారు.





శ్రీకాళహస్తి: ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, నాగలాపురంలో